

4లో

ఎమ్మెల్యేల కొనుగోళ్లపై ఆధారాలు ఇవ్వాలి

RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

KKR NEWS

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, ఆదివారం 4-2-2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 134 పేజీలు : 4 వెల : 5-00

## అడ్వాణీకి భారతరత్న

బీజేపీ కురువృద్ధునికి అత్యున్నత పౌర పురస్కారం

శిఖర సమానుడికి సముచిత గౌరవం: మోదీ

తనకిది అత్యంత భావోద్వేగ క్షణాలన్న ప్రధాని

కేంద్ర మంత్రులు తదితరుల అభినందనలు

అత్యంత వినమ్రంగా స్వీకరిస్తున్నా..

నా ఆశయాలకు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవం : అడ్వాణీ



**న్యూఢిల్లీ:జర్నలిస్ట్ వార్త**

రాజకీయ కురు వృద్ధుడు, బీజేపీ అగ్ర నేత లాల్‌కృష్ణ అడ్వాణీ (96)కి కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఎక్స్‌లో ఈ మేరకు పోస్ట్ చేశారు. ఆ వెంటనే రాష్ట్రపతి భవన్ నుంచి ఈ మేరకు ప్రకటన వెలువడింది. అయోధ్యలో రామాలయం నిర్మాణం కోసం 1990లో దేశవ్యాప్త రథయాత్రతో బీజేపీకి ఊపు తెచ్చి అధికార సాధనకు బాటలు పరిచిన అడ్వాణీని, రామాలయ ప్రారంకోత్సవం జరిగిన కొద్ది రోజులకే భారతరత్న వరించడం విశేషం. అడ్వాణీకి ఈ సందర్భంగా మోదీ అభినందనలు తెలిపారు.

సమకాలీన రాజకీయవేత్తల్లో అత్యంత గౌరవనీయుడు అడ్వాణీ. దేశాభివృద్ధిలో ఆయనది అత్యంత కీలక పాత్ర. అచంచలమైన చిత్తశుద్ధి, అంకితభావంతో దేశానికి దశాబ్దాల పాటు సేవ చేశారు. ప్రజాస్వామ్యానికి జాతీయవాద విలువలను కూర్చిన గొప్ప నాయకుడు. అత్యంత కింది స్థాయి నుంచి మొదలై ఉప ప్రధానిగా ఎదిగారు. రాజకీయాల్లో నైతిక విలువలకు నూతన ప్రమాణాలు నెలకొల్పారు" అంటూ ప్రశంసించారు. "ఇది నాకెంతో భావోద్వేగపూరిత క్షణం. అడ్వాణీతో అత్యంత సన్నిహితంగా

మిగతా 2లో

## కాంగ్రెస్ రాగానే
# కరెంట్ పోతోంది

గత పదేళ్లలో కరెంట్ పోయిన దాఖలా లేదు

గ్రామీణ ఓటర్లు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేశారు

హైదరాబాద్ ప్రజలు అభివృద్ధి చూసి ఆదరించారు

కూకట్‌పల్లి సమీక్షలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిగతా 2లో





**హైదరాబాద్,ఫిబ్రవరి3 జర్నలిస్ట్ వార్త**

హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మారని కేటీఆర్ ఆరోపించారు. పదేళ్లలో కరెంట్ పోలేదని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతుందన్నారు. శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. డిసెంబర్9న రైతులను లోన్లు తెచ్చుకోవాలని అన్నారని.. ఇప్పటి దాకా రుణమాఫీ చేయలేదని అన్నారు. డిసెంబర్ 9, జనవరి 9 పోయింది ఫిబ్రవరి 9 వచ్చింది ఇంకా రుణమాఫీ కాలేదంటూ ఎద్దేవా చేశారు. 500 రూపాయల బోనస్ రైతులకు ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. 70 ఏళ్ల వృక్తి కేసీఆర్‌ను

- మిగతా 2లో పేజిలో

## మరింత పటిష్టంగా
# భారత నావికా దళం

ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం

లాంఛనంగా ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్




## ఇంద్రవెల్లి సభతో బిఆర్ ఎస్ నేతల కళ్లు బైర్లు

- అందుకే విమర్శలు చేస్తేన్నారు
- ప్రియాంక రాకపైనా కవిత అక్కసు
- ప్రియాంక కాలిగోటికి కూడా కవిత సరిపోరు
- ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,ఫిబ్రవరి3

ప్రియాంక గాంధీ చేతులమీదుగా మహిళలకు 500కే గ్యాస్ సింలిండర్ పథకం అమలు చేస్తే అడ్డుకుంటామని, నల్లబెలూన్లు ఎగురేస్తామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇంతకన్నా దుర్మార్గం మరోటి ఉండదన్నారు. ప్రియాంక కాంగ్రెస్ అగ్రనేత

మిగతా 2లో




2లో

## రాజకీయాల్లోకి దిగిన భట్టి సతీమణి

- ఖమ్మం లోక్‌సభ టిక్కెట్
- కోసం భారీ ర్యాలీ ర్యాలీగా వచ్చి గాంధీభవన్‌లో దరఖాస్తు
- టిక్కెట్ ఎవరికిచ్చినా గెలుపుకోసం కృషి చేస్తా

## 75 గజాల్లోపు ఉన్నా.. అనుమతి తప్పనిసరి

- ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక 'ఆక్యుపెన్సీ' అవసరం లేదు
- తేల్చిచెప్పిన ఉన్నత న్యాయస్థానం
- జీహెచ్ఎంసీ వాదనలను సమర్థించిన హైకోర్టు



2లో

హైదరాబాద్: జర్నలిస్ట్ వార్తరాష్ట్రంలో 75 చదరపు గజాల కంటే తక్కువ విస్తీర్ణం ప్లాట్‌లో ఎలాంటి నిర్మాణాన్ని చేపట్టాలనుకున్నా..భవన యజమానులు మున్సిపాలిటీ లేదా కార్పొరేషన్ నుంచి ధ్రువీకరణ పత్రాన్ని పొందడం తప్పనిసరి అని హైకోర్టు స్పష్టం చేసింది. 75 చదరపు గజాల కంటే తక్కువ ఉన్నా.. ఎక్కువ ఉన్నా అధికారుల నుంచి ధ్రువీకరణ, పని ప్రారంభ ఉత్తర్వును పొందాలని, దీనికి ఎలాంటి మినహాయింపు లేదని తేల్చిచెప్పింది. తమ ప్లాట్‌లలో నిర్మాణ

- మిగతా 2లో పేజిలో

## ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

అభినందించిన మంత్రులు జూపల్లి, పొంగులేటి



**హైదరాబాద్,ఫిబ్రవరి3 : జర్నలిస్ట్ వార్త**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని కార్యాలయంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కఅప్ష మోహన్ రావు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## ప్రజల క్షేమం కోరి రాహుల్ యాత్ర

మోడీని ఓడిస్తేనే ప్రజలకు మేలు

ఢిల్లీ సభలో మల్లి కార్జున ఖర్గే పిలుపు

# మరింత పటిష్టంగా భారత నావికా దళం

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నం,ఫిబ్రవరి3(ఆర్ఎన్ఎ): భారత నావికాదళం రోజురోజుకూ మరింత పటిష్టంగా మారుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిందూ మహాసముద్రం, ఇండియన్ పసిఫిక్ ప్రాంతంలో ఏదైనా సంభవిస్తే, మొదటగా స్పందించేది మన ఇండియన్ నేవీ అని వెల్లడించారు. విశాఖపట్నంలో పర్యటిస్తున్న సందర్భంగా ఐఎన్ఎస్ సంధాయక్ ను రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితమిచ్చారు. నావల్ డాక్‌యార్డ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ సంధాయక్‌ను శనివారం ప్రారంభించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని, వాటి ప్రతిభను, ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. హిందూ మహాసముద్రం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత నావికాదళం ఇప్పుడు మరింత పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కెప్టెన్ ఆర్.ఎం.థామస్ సంధాయక్ నౌకకు కమాండింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు.ప్రపంచ వాణిజ్యం గురించి చెప్పాలంటే.. హిందూ మహాసముద్రం ఎప్పటికీ ప్రధాన కేంద్రంగా, హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. హిందూ మహాసముద్రంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్, గల్ఫ్ ఆఫ్ గినియా మొదలైన చౌక్ పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా పెద్ద మొత్తంలో అంతర్జాతీయ వ్యాపార లావాదేవిలు జరుగుతున్నాయి. అదే సమయంలో అక్కడ ప్రమాదాలు, బెదిరింపులు, దోపిడీలు జరిగే అవకాశం ఉందని.. కానీ వాటిని తిప్పికొట్టే సామర్థ్యం భారత నేవీకి ఉందన్నారు. భారత నావికాదళం ఇటీవల ఎన్నో రెస్క్యూ ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించిందన్నారు. సముద్ర దొంగల్ని, స్మగ్లింగ్‌కు పాల్పడే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని మరోసారి హెచ్చరించారు. ఈ విషయంపై భారత నేవీ ప్రతిజ్ఞ చేస్తోందన్నారు. ఇటీవల 80 మంది మత్స్యకారులను రక్షించామని ఐఎన్ఎస్ సంధాయక్ ను ప్రారంభించిన సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ గుర్తుచేశారు. వైజాగ్ నేవల్ డాక్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్‌తో పాటు భారత నేవీ అధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్క, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ల్గ÷డ్రోగ్రాఫిక్ సర్వే జరిపేందుకు 'ఐఎన్ఎస్ సంధాయక్'ను రూపొందించారు. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇవ్వడంతో కోల్‌కతాలోని



గా÷-డ్గ÷న్‌రీచ్ షిప్ బిల్డింగ్ ఇంజినీర్స్ సంస్థ తాజాగా జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ సంధాయక్ ను నిర్మించింది. 2019లో ఐఎన్ఎస్ సంధాయక్ నిర్మాణం పనులు చేపట్టగా.. 2021 డిసెంబరు 5న జలప్రవేశం చేయించారు. క్రమంగా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు కొనసాగించి తక్కువ సమయానికే ప్రాజెక్టు కంప్లీట్ చేసింది బీఆర్ఎస్ఈ. ఐఎన్ఎస్ సంధాయక్ 3,800 టన్నుల సామర్థ్యం కలిగి ఉంది. దీని పొడవు 110 మీటర్ల పొడు కాగా.. దీనిపై హెలిపాడ్, సర్వే టెక్నికల్ ఈక్విప్‌మెంట్స్, రెండు డీజిల్ యంత్రాలు అమర్చారు.

## ఇంద్రవెల్లి సభతో బిఆర్ఎస్ నేతల కళ్లు బైర్లు

అన్న విషయం కవిత తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రియాంక కాలి గోటికి కూడా కవిత సరిపోదని మండిపడ్డారు. ఇంద్రవెల్లి సభ చూసిన బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అక్కసు వెళ్ల గక్కుతున్నా రని విమర్శించారు. అందుకే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రియాంకది త్యాగాల కుటుంబం అయితే.. కవితది అమరుల త్యాగాల మీద రాజభోగాలు అనుభవిస్తున్న కుటుంబమని ధ్వజమెత్తారు.

ఇంద్రవెల్లి సభ పార్టీ నిధులతో నిర్వహించాం..బీఆర్ఎస్‌లా ప్రజాధనం దుర్వియోగం చేయలేదని చెప్పారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని సొంత ఎస్టేట్ గా భావించి దోచుకున్నారని విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. పదే పదే ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటున్న బీఆర్ఎస్ కు ఎందుకంత అక్కసని ప్రశ్నించారు. మాజీ సీఎస్ సోమేష్ కుమార్ సాగు చేయని భూమికి రూ.14 లక్షల రైతుబంధు తీసుకున్నారు.. ఇలా కోట్లాది రూపాయల రైతుబంధు మింగిన వారెవరో కక్కిస్తామన్నారు. అసలైతన రైతులకు రైతుబంధు ఇస్తామని చెప్పారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత ఇంద్రవెల్లి సభ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ నిధులు ఎలా ఉపయోగించారని కవిత ప్రశ్నించారు. ఏ హోదాలేని ప్రియాంక గాంధీని ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలా పిలుస్తారని ప్రశ్నించారు.

## ప్రజల క్షేమం కోరి రాహుల్ యాత్ర

నయూఢిల్లీ,ఫిబ్రవరి 3 మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకే రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఒకవేళ ఈ పోరాటం విఫలమైతే మోదీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. పార్టీలో ఏఒక్కరూ తీసుకోని సాహసోపేత నిర్ణయం రాహుల్ తీసుకున్నారని కొనియాడారు. ఈమేరకు తూర్పు దిల్లీలో జరిగిన 'న్యాయ్ సంకల్ప్ సమ్మేళన్' ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టారని ఖర్గే అన్నారు. ప్రతికూల, శీతల వాతావరణంలో ఈ యాత్ర కొనసాగుతోందన్నారు. భాజపా అన్యాయాలకు వ్యతిరేకంగా ఈ పోరాటం అని చెప్పారు. 'ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని రక్షించడానికి కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటానికి మద్దతు ఇవ్వకపోతే మోదీకి బానిసలుగా మిగిలిపోవాల్సి ఉంటుంది' అని ఖర్గే అన్నారు. యువతకు ఉద్యోగాలు, నల్లధనం వెనక్కి రప్పిస్తామంటూ బూటకపు హామీలతో మోదీ గద్దెనెక్కారని ఖర్గే విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడమే మోదీ గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే.. కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన 411 మంది శాసనకర్తలపై కేసులు పెట్టి.. భాజపా జైలుకు పంపిందన్నారు. విపక్ష పార్టీ ఎమ్మెల్యేలపై కేసులు పెట్టి ఆయా రాష్ట్రాల్లో అధికారం చేపడుతోందని దుయ్యబట్టారు. ఝార్ఖండ్‌లో ఆ పార్టీ చేస్తున్న కుటిల యత్నాలు ఎంతమాత్రం ఫలించవన్నారు. దిల్లీలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అద్వాణీకి భారతరత్న

(మొదటి పేజీ తరువాయి)

మెలిగి ఎంతగానో నేర్చుకునే అవకాశం నాకు దక్కింది" అని ఈ సందర్భంగా మోదీ అన్నారు. ప్రకటన అనంతరం అద్వాణీకి మోదీ ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.

తనకు అత్యున్నత పౌర పురస్కారం లభించడం పట్ల అద్వాణీ హర్షం వెలిబుచ్చారు. "దేశం కోసమే నా జీవితమంతా ధారపోశా. నా ఆశయాలకు సిద్ధాంతాలకు దక్కిన గౌరవమిది. నాకెంతో ఆనందంగా ఉంది" అన్నారు. ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయి. అద్వాణీతో కలిపి ఇప్పటిదాకా 50 మందికి ఈ పురస్కారం దక్కింది. పది రోజుల క్రితమే బిహార్ దివంగత ముఖ్యమంత్రి, ప్రఖ్యాత సామాజికవేత్త కర్పూరి ఠాకూర్‌కు కూడా కేంద్రం భారతరత్న ప్రకటించడం తెలిసిందే. ఒక ఏడాదిలో గరిష్ఠంగా ముగ్గురికి ఈ పురస్కారం ఇవ్వవచ్చు. కానీ 1999లో మాత్రం నలుగురికి భారతరత్న ప్రకటించారు.

కుటుంబ రాజకీయాలను సవాలు చేసిన అద్వాణీ: మోదీ

సంభాల్‌పూర్ (ఒడిశా):

అద్వాణీ ఆజన్మాంతం కుటుంబ రాజకీయాలను సవాలు చేశారని, దేశ ప్రజాస్వామిక విలువల పునరుద్ధరణ కోసం పోరాడారని మోదీ అన్నారు. బీజేపీపై అంటరాని పార్టీ ముద్రను పోగొట్టి ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రాజకీయ వేదికగా తీర్చిదిద్దారని కొనియాడారు. "దివంగత ప్రధాని వాజ్‌పేయితోకలిసి భారత ప్రజాస్వామ్యానికి అద్వాణీ జాతీయ విలువలద్దారు.దేశ ప్రజాస్వామ్యాన్ని ఒక కుటుంబ గుత్తాధిపత్యం నుంచి విముక్తం చేసేందుకు నిరంతరం పోరాడారు. ఆయనకు భారతరత్న లభించడం బీజేపీకి, దాని అసంఖ్యా కార్యకర్తలకు కూడా గొప్ప గౌరవం" అని ఒడిశాలోని సంభాల్‌పూర్ ర్యాలీలో మోదీ పేర్కొన్నారు.మరోవైపు కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, అనురాగ్ ఠాకూర్ తదితరులతో పాటు పలు పార్టీల నాయకులు కూడా అద్వాణీకి అభినందనలు తెలిపారు. దేశానికి, బీజేపీకి, పార్టీ సిద్ధాంతానికి ఆయన చేసిన నిస్వార్థ సేవలను వర్ణించేందుకు మాటలు చాలవని షా అన్నారు. తన గురువైన అద్వాణీకి ఇంతటి గౌరవం దక్కడం ఆనందంగా ఉందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. ఆయనకు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపానన్నారు.జేడీ(ఎస్) నేత కుమారస్వామి, ఎల్‌జేపీ (రాంవిలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు తదితరులు అద్వాణీకి అభినందనలు తెలిపారు. నేడు అయోధ్యలో రామాలయం కొలువుదీరిందంటే అందుకు అద్వాణీయే కారణమని బీజేపీ సీనియర్ నేత యడియూరప్ప అన్నారు. త్వరలో దిగిపోనున్న మోదీ సర్కారు బీజేపీ ఓటుబ్యాంకును కాపాడుకునేందుకే అద్వాణీకి భారతరత్న ప్రకటించిందని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ విమర్శించారు.

# 75 గజాల్లోపు ఉన్నా.. అనుమతి తప్పనిసరి

(మొదటి పేజీ (తరువాయి)

పనులను ఆపివేయాలంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నోటీసులు జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ నేరేడ్‌మెట్ వినాయకనగర్‌కు చెందిన ఒక కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులు పిటిషన్ దాఖలు చేశారు.

పిటిషనర్లలో తండ్రీ కొడుకులు, ప్లాట్‌ను రెండు భాగాలుగా విభజించారు. టీఎస్ బీపాస్ చట్టం-2020 ప్రకారం నిర్మాణాలకు రిజిస్ట్రేషన్ చేసుకుని ఒక్కొక్కటి 40 చదరపు గజాల్లో నిర్మాణాన్ని ప్రారంభించారు. మరొక పిటిషనర్ 54 చదరపు గజాలలో నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే వీరి నిర్మాణాలపై పొరుగు వారు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిర్మాణాలను ఆపివేయాలంటూ జీహెచ్ఎంసీ నోటీసులు జారీ చేసింది. అయితే టీఎస్ బీపాస్ చట్ట ప్రకారం నిర్మాణాలను ప్రారంభించామని.. జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసులను రద్దు చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్లు కోరారు.

ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ తడకమళ్ల వినోద్‌కుమార్ విచారణ చేపట్టారు. జీహెచ్ఎంసీ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్లు రిజిస్ట్రేషన్ చేసుకుంటే మాత్రమే సరిపోదని, దాని పరిశీలన తర్వాతే నిర్మాణంపై ముందుకు వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఇదే విషయాన్ని టీఎస్ బీపాస్ చట్టంలోని సెక్షన్ 7 చెబుతోందని చెప్పారు. రిజిస్ట్రేషన్ తర్వాత అధికారులు నిర్ణయం తీసుకోవడానికి 21 రోజుల సమయం ఉంటుందని, ఆ తర్వాత ఎలాంటి కారణం చూపకుండా దరఖాస్తును ఆపితే పిటిషనర్లు ముందుకు వెళ్లవచ్చని తెలిపారు.

# కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతోంది

(మొదటి పేజీ (తరువాయి)

నోటికొచ్చినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సీఎం స్థాయి మరిచి కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. మార్చి 17 తర్వాత రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం ఇస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అంటున్నారన్నారు. పదేళ్లు మోడీ తమకు సహకరించకపోయినా తాము ఇచ్చిన హామీలు నెరవేర్చామని అన్నారు. 29 వేల లీటర్ల వరకు మంచినీటిని ఉచితంగా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంచి నీటికి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. 'మన కోసం తెగించి కొట్లాడే ఎంపీలు ఉండాలని... దూ దూ బసవన్నలు కాదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో అన్ని నియోజక వర్గాలను గెలుచుకున్నామన్నారు. ప్రజల తీర్పే శిరోధార్యమన్నారు. ఇప్పుడు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రైతులు రైతుబందు కోసం ఫోన్‌ల వైపు చూస్తున్నారన్నారు. ఫ్రీ బస్‌తో మహిళలు కొట్లాడుకుంటున్నారని.. పథకం మంచిదే.. కానీ బస్‌లను పెంచాలని సూచించారు.



ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల తరుపున పోరాడడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి లబ్దిచేకూరే వరకు పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. కూకట్ పల్లి స్థానంలో గెలిచి బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించిందన్నారు. చీకటి ఉంటేనే వెలుతురు తెలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూస్తే కాంగ్రెస్ పార్టీ పాలన అర్థం అవుతుందన్నారు. చిన్న పిల్లలు కూడా కాంగ్రెస్ పార్టీ హామీలను గుర్తు చేయాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. హైదరాబాదీ ఓటర్లు తెలివిగా అభివృద్ధికి ఓటేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ మధ్య తేడా కేవలం 1.8 శాతమేనని గుర్తు చేశారు హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 39 స్థానాలు వచ్చాయన్నారు. ప్రజలు మనకు ప్రతిపక్ష హోదా ఇచ్చారని, ఆ బాధ్యత నెరవేర్చాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీద సీఎం రేవంత్ రెడ్డి నోరు పారేసుకుంటున్నాడని కేటీఆర్ ఆక్షేపించారు. తమకు నోరు ఉందని, వంద రోజుల వరకూ తామూ ఓపిక పడతామన్నారు. ఇప్పుడు హైదరాబాద్ గల్లీల్లోకి వాటర్ ట్యాంకర్లు వస్తున్నాయన్నారు.

# రాజకీయాల్లోకి దిగిన భట్టి సతీమణి

హైదరాబాద్,ఫిబ్రవరి3తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని ఖమ్మం పార్లమెంట్ సీట్ కోసం దరఖాస్తు సమర్పించారు. తన మద్దతుదారులతో కలిసి అట్టహాసంగా గాంధీ భవన్‌కు వచ్చి స్వయంగా దరఖాస్తు చేశారు. ఇప్పటికే ఆమె మద్దతుదారులు ఒకసారి దరఖాస్తు సమర్పించారు. శనివారం ఆమె స్వయంగా వచ్చి అప్లికేషన్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆమె అనుచరులు బ్యాండ్ మేళా, టపాసుల మోతలతో గాంధీ భవన్ వద్ద హంగామా చేశారు. అంతకుముందు దాదాపు 500 కార్ల కాన్వాయ్ తో ఖమ్మం నుంచి ఆమె భారీ ర్యాలీగా తరలివచ్చారు. ఖమ్మం నగరంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత భారీ కాన్వాయ్ తో ర్యాలీగా హైదరాబాద్ వచ్చారు. ప్రత్యక్ష రాజకీయాలలో వస్తున్నానని, ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. సోనియా, ప్రియాంక పోటీకి దిగినా.. లేక హైకమాండ్ ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తామని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే తమందరి లక్ష్యమని చెప్పుకొచ్చారు.

ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు పలువురు నాయకులు ఆసక్తి చూపడంతో ఆసక్తి నెలకొంది. ఇటీవల మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ప్రెస్ మీట్ పెట్టి ఇక్కడి నుంచి సోనియా గాంధీ పోటీ చేస్తారని లేకుంటే, తానే బరిలో నిలుస్తానని స్పష్టం చేశారు.

ఇదే సీటు కోసం కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి, మరో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లు కూడా పోటీలో ఉన్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే.. ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి బరిలో ఉంటారనే వార్తలు కూడా వస్తున్నాయి. దీంతో ఇప్పుడు ఖమ్మం కాంగ్రెస్ పార్టీ హాట్‌సీటుగా మారిందనే చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలోని 19 పార్లమెంట్ స్థానాలున్నాయి.ఈ 17 స్థానాల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తుంది.ఈ మేరకు ఆయా పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఇంచార్జీలుగా మంత్రులను ఆ పార్టీ నియమించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఖమ్మంలో భారీ మెజార్టీ వచ్చింది. అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రత్యర్థులకు అందనంత దూరంలో ఉండటంతో గెలుపు ఖాయమని భావిస్తున్నారు. దీంతో టిక్కెట్ కోసం పోటీ పడే వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది.

మల్లు భట్టి విక్రమార్క హైకమాండ్ వద్ద కూడా తన భార్యకు టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎవరి పేరునూ సిఫారసు చేయడం లేదని.. సోనియా గాంధీని మాత్రం పోటీ చేయాలని కోరుతున్నారని అంటున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ ఎవరికి సీటిస్తే వారిని గెలిపిస్తామని చెబుతున్నారు.

## జేఈఈ మెయిన్‌కు రికార్డు స్థాయిలో హాజరు

**పేపర్-1లో 95.80 శాతం, పేపర్-2లో 75 శాతం**
**మెయిన్ నిర్వహణలో ఇదే అత్యధికం**
**ఈ ఏడాది తొలి సెషన్‌కు 12.31 లక్షల దరఖాస్తులు**
**గత రెండేళ్లతో పోలిస్తే 27 శాతం అధికంగా రిజిస్ట్రేషన్లు**
**ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య సెషన్-2 పరీక్షలు**



అమరావతి: జాతీయ సాంకేతిక విద్యా సంస్థల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ మెయిన్ పరీక్షకు రికార్డు స్థాయిలో అభ్యర్థులు హాజరయ్యారు. జనవరి 24 నుంచి ఈ నెల 1 వరకు జరిగిన జేఈఈ తొలి సెషన్ పేపర్-1 (బీఈ/బీటెక్) పరీక్ష 95.80 శాతం, పేపర్-2 (బీఆర్క్/బీప్లానింగ్) పరీక్ష 75 శాతం మంది రాయడం విశేషం.

చరిత్రలో ఎన్నడూ లేనంతంగా ఈసారి జేఈఈ మెయిన్‌కు 12,31,874 మంది దరఖాస్తు చేశారు. ఇందులో 8,24,945 మంది పురుషులు, 4,06,920 మంది మహిళలు, 9 మంది థర్డ్ జెండర్ ఉన్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ సంఖ్య 27 శాతం ఎక్కువ. తాజాగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అత్యధికంగా 12,25,529 మంది పరీక్షకు హాజరయ్యారు.

291 ప్రాంతాల్లో 544 పరీక్ష కేంద్రాలు..

ఈ ఏడాది జేఈఈ మెయిన్‌కు అత్యధికంగా దరఖాస్తులు రావడంతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పరీక్ష కేంద్రాలు పెంచింది. సెషన్-1 కోసం 291 ప్రాంతాల్లో 544 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో 21 పరీక్ష కేంద్రాలు విదేశాల్లో ఉండటం విశేషం.దోహా, దుబాయ్, ఖాట్మండు, మస్కట్, రియాద్, షార్జా, సింగపూర్, కువైట్ సిటీ, కౌలాలంపూర్, లాగోస్/అబుజా, కొలంబో, జకార్తా, మాస్కో, ఒట్టావా, పోర్ట్‌లూయిస్, బ్యాంకాక్, వాషింగ్టన్ డీసీతో పాటు ఈ ఏడాది తొలిసారిగా అబుదాబి, హాంకాంగ్, ఓస్లో నగరాల్లో జేఈఈ మెయిన్ పరీక్షను నిర్వహించారు.

రెండో సెషన్ తేదీల్లో మార్పు..

జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షల షెడ్యూల్‌ను ఎన్‌టీఏ మార్పు చేసింది. తొలుత ఏప్రిల్ 1 నుంచి 15 మధ్యలో పరీక్షలు నిర్వహించాలని భావించినప్పటికీ వాటిని ఏప్రిల్ 4 నుంచి 15 మధ్యలోకి మార్చింది. మార్చి 2 అర్ధరాత్రి 11.50 గంటల వరకు సెషన్-2 కోసం దరఖాస్తులు స్వీకరించనుంది. గతంలోనే రెండు సెషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇప్పుడు రెండో సెషన్‌కు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. అభ్యర్థి సెషన్‌లో ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్‌టీఏ హెచ్చరించింది.

# భాజాపా అగ్రనేత అద్వానీకి భారతరత్న

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. దేశాభివృద్ధిలో అద్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు.'అద్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్న ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటర్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా' అని ప్రధాని రాసుకొచ్చారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని ఎక్స్ వేదికగా ఆయన తెలిపారు. ' భారతరత్న గౌరవం అందుకోబోతున్న ఎల్‌కే అద్వానీతో నేను మాట్లాడి అభినందనలు తెలిపాను. మన కాలంలో అత్యంత గౌరవనీయులైన రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. అద్వానీ జీవితంలో క్షేత్రస్థాయిలో పని చేయడం మొదలుపెట్టి ఉప ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసే అత్యున్నత స్థాయికి ఎదిగారు. మన హోంమంత్రిగా కూడా సేవలు అందించారు. పార్లమెంట్‌లో ఆయన అడుగులు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయ మైనవి, గొప్ప దూరదృష్టితో నిండి ఉన్నాయి' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఎల్‌కే అద్వానీకి భారతరత్న అవార్డును ప్రదానం చేయడం తనకు చాలా భావోద్వేగభరితమైన క్షణమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఎల్‌కే అద్వానీతో ఉన్న రెండు ఫొటోలను ప్రధాని షేర్ చేశారు. అద్వానీ దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో పారదర్శకత, సమగ్రతతో సేవలు అందించారని కొనియాడారు. తిరుగులేని నిబద్ధత, రాజకీయ నైతికతలతో ఆదర్శప్రాయమైన ప్రమాణాలను నెలకొల్పారని ప్రధాని మోదీ ప్రశంసించారు. జాతీయ ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం ఆయన అసమానమైన కృషి చేశారని ప్రశంసల జల్లు కురిపించారు. ఆయనతో మాట్లాడి, ఆయ నుంచి పాఠాలు నేర్చుకోవడానికి తనకు లెక్కలేనన్ని అవకాశాలు లభించడం ఎల్లప్పుడు గొప్ప అదృష్టంగా భావిస్తానని మోదీ చెప్పారు. అద్వానీకి ముందు ఇటీవలే కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించారు. బిజెపి అగ్రనేత




వాజ్‌పేయ్‌కి కూడా భారతరత్న ప్రకటించారు. ఇకపోతే ఎల్‌కే అద్వానీ బీజేపీకి అత్యధికకాలం అధ్యక్షుడిగా పనిచేసిన ఘనత వహించారు. 1980లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగారు. ఇక అటల్ బిహారీ వాజ్‌పేయి సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి వచ్చిన 90వ దశకంలో బీజేపీ ఎదుగుదల కోసం ఎల్‌కే అద్వానీ విశేష కృషి చేశారు. 2002–04 వరకు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని మంత్రివర్గంలో ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించారు. అద్వాణీ పూర్తి పేరు లాల్ కృష్ణ అద్వాణీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ లో జన్మించారు.

అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆరెస్సెస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. దేశ విభజన తర్వాత భారత్‌కు వలస వచ్చిన అద్వాణీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో దిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970–72లో భారతీయ జనసంఘ్ దిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆర్గనైజర్ అనే పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు. 1970లో దిల్లీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977–80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977–79 వరకు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలవడంతో రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు.1980లో అద్వాణీ సహా కొంతమంది జన సంఘ్‌ను వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయీతో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది.

## నూతన ఏసి స్లీపర్ క్లాస్ బస్సులను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ




హనుమకొండ, ఫిబ్రవరి 3(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ బస్టాండ్ లో దేవాదాయ, ధర్మాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నూతన ఏసి స్లీపర్ క్లాస్ బస్సులను శనివారం జెండా ఊపి ప్రారంభించారు. వారి వెంట వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉన్నారు. అనంతరం ఆర్టీసీలో పనిచేసి చనిపోయినవారి కుటుంబ సభ్యులకు కండక్టర్ గా కారణ్య నియమాక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్టీసీ ఆర్ఎంఓ, డిప్యూటీ ఆర్ఎంఓ, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త, మునిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కారణ్య నియమాక పత్రాలు స్వీకరించిన వారు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల తరవాత అద్వానీకి గుర్తింపు

**భారతరత్న ప్రకటనపై కాంగ్రెస్ నేత ఆల్కా లాంబా**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 :బీజేపీ అగ్రనేత, దేశ మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి భారతరత్న ఇవ్వనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటిండంపై కాంగ్రెస్ ప్వందించింది.. దీనిపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా స్పందించారు. ఎల్‌కే అద్వానీకి అభినందనలు తెలిపిన ఆమె, త్వరలోనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు కూడా భారతరత్న ఇస్తారేమోనన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయ లబ్ది కోసం ప్రతిదీ చేస్తారని ఎద్దేవా చేశారు. చాలా కాలానికి ఎల్‌కే అద్వానీకి ప్రభుత్వ గౌరవం దక్కిందని, అయితే పదేళ్లలో అసలు గౌరవం దక్కలేదని కాంగ్రెస్ నేత ఉదిత్ రాత్ అన్నారు. ప్రతి కార్యక్రమంలో ప్రధాని మోదీ ఆయనను విస్మరిస్తూనే ఉన్నారన్నారు. ఆయనను కనీసం రాష్ట్రపతిగా కూడా చేయలేదన్నారు. ఏదైతేనేం చివరికి భారతరత్నతో సత్కరించడం సంతోషమన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పదేళ్ల పదవీకాలంలో ఇప్పటివరకు 7 మంది వ్యక్తులకు వారి విశిష్ట సేవలకు భారతరత్న అవార్డును ప్రదానం చేసింది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయితో ప్రారంభించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రదానం చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ప్రముఖ భారతీయ జనతా పార్టీ నాయకుడు

, దేశ మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి భారతరత్నను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారు. మోడీ ప్రభుత్వంచే భారతరత్న అవార్డు పొందిన ఏడుగురు వ్యక్తులలో ముగ్గురు భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో సంబంధం కలిగి ఉన్నారు. వారిలో అటల్ బిహారీ వాజ్‌పేయి, నానాజీ దేశ్‌ముఖ్, లాల్ కృష్ణ అద్వానీలు ఉన్నారు. అదే సమయంలో, దేశ మాజీ రాష్ట్రపతి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రణబ్ ముఖర్జీకి కూడా ఈ గౌరవం లభించింది. సోషలిస్టు నేతగా పనిచేసిన కర్పూరీ ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారతరత్న ప్రకటించింది. ప్రణబ్ ముఖర్జీకి కూడా భారతరత్నను ఇచ్చారు. ఇది కాకుండా, సంగీత రంగంలో చేసిన కృషికి గాను నరేంద్ర మోదీ ప్రభుత్వం భూపేన్ హజారికాకు భారతరత్న ఇచ్చింది. అదే సమయంలో, పండిట్ మదన్ మోహన్ మాలవ్య స్వాతంత్ర్య ఉద్యమంలో సాటిలేని కృషి చేశారు. అంతేకాదు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం స్థాపనలో ప్రధాన పాత్ర పోషించారు. ఆయనకు కూడా ఈ గౌరవం దక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ గౌరవాన్ని అందించిన ఏడుగురిలో నలుగురికి మరణానంతరం ఇచ్చారు.

# పాలకుర్తి యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు


**- వేలాది మందికి మహన్నదానం**



పాలకుర్తి, ఫిబ్రవరి 3(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల సంధ్యారాణి చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. రాజీవ్ చౌరస్తాలో మహన్నదానం కార్యక్రమాన్ని ఝాన్సీరెడ్డి ప్రారంభించారు. మహన్నదాన కార్యక్రమానికి ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. అనంతరం చౌరస్తాలోని వీధి వ్యాపారులు పలకరించారు. వారి స్థితిగతులు తెలుసుకున్నారు. వారి వద్ద కొన్ని వస్తువులు కొనుగోలు చేశారు. వీధి వ్యాపారులను ఆదుకునేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ పుష్పలత నాగన్న, మహిళా, బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాజయ్య బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పే అవకాశం..

వరంగల్, ఫిబ్రవరి 3(జర్నలిస్ట్ వార్త): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు శనివారం సాగుతుంది. ఈ సందర్భంగా హనుమకొండలోని ఆయన నివాసంలో తన ముఖ్య అనుచరులతో రాజయ్య ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పూర్తిస్థాయి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ సాధనలో భాగంగా డాక్టర్ రాజయ్య కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఆయన టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం డిప్యూటీ సీఎంగా కొద్దికాలం కొనసాగారు. వివిధ రాజకీయ పరిణామాల మధ్య రాజయ్యను పదవి నుండి కెసిఆర్ తొలగించారు. మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆయనకు బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడంతో అప్పటినుండి రాజయ్య అసంతృప్తిగానే ఉన్నారు. పార్టీలో కూడా రాజయ్యకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో టికెట్ రాజయ్యకు ఇస్తారనే ప్రచారం మొదట జరిగినప్పటికీ, ఇప్పుడు ఆ ప్రస్థావన రాకపోవడంతో రాజయ్య మరింత అసంతృప్తి చెందినట్లు తెలుస్తోంది. వీటన్నిటికీ బదులుగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ టికెట్ రాజయ్యకు కేటాయించే అవకాశం ఉందని ప్రచారం సాగుతుంది. ఎట్టకేలకు రాజయ్య టిఆర్ఎస్ పార్టీకి స్వస్తి చెప్పి, కాంగ్రెస్ లో చేరేందుకు ఖరారైనట్లు ఆయన ముఖ్య అనుచరులు చెప్పుకొస్తున్నారు.

# మేడారం జాతరలో ప్లాస్టిక్ సంచులు నిషేధించాలి

**- కాటన్ సంచులు మాత్రమే ఉపయోగించాలి**
**- ఆలయ సమీపంలో శుభ్రం చేస్తున్న మంత్రి సీతక్క**


ములుగు, ఫిబ్రవరి 3(జర్నలిస్ట్ వార్త): ఐటిడిఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాల 2 వందల మంది విద్యార్థులతో శనివారం ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గ్రామ పంచాయితీ సిబ్బంది యూనిఫాం ధరించి పరిశుభ్రత పనులు ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత, పర్యావరణ పరిరక్షణ చర్యలు పాటిస్తూ 2024 మేడారం మహా జాతర పురస్కరించుకోవాలని అన్నారు. ప్రధానంగా జాతరకు తరలివచ్చే భక్తుల సంఖ్య లక్షల్లో ఉంటుంది. అందువల్ల పారిశుధ్య కార్మికులతో పాటు ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతరకు వచ్చే భక్తులందరూ ప్లాస్టిక్ రహిత సంచులను నిషేధిస్తూ, కాటన్ సంచులను మాత్రమే ఉపయోగించాలని సూచన చేశారు. మనుషులతో పాటుగా సమాజంలో జీవిస్తున్నటువంటి వన్యప్రాణులు, ప్రజలకు కానీ హాని కలిగించే ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించాలని మంత్రి సీతక్క కోరారు. ఈ సారి జరగబోయే మేడారం జాతర ప్లాస్టిక్ రహిత జాతరగా నిర్వహించుటకు ప్రజలతో పాటు భక్తులు బాధ్యతగా భావించి, జాతర విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్, అంకిత్ ఐఏఎస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ ఎటూర్



నాగారం, శ్రీజ ఐఏఎస్ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) తో కలిసి గుడి ఆవరణలో చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో భాగస్వామ్యం వహించారు. 24 లక్షలు విలువ గల ఫుడ్ ట్రక్ వాహనాలను పారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, జాతర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బమ్మెర గ్రామాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జి

**- పోతన సమాధి వద్ద ఘన నివాళి**



పాలకుర్తి, ఫిబ్రవరి 3(జర్నలిస్ట్ వార్త): జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని శ్రీ మహాకవి పోతన జన్మించిన బమ్మెర గ్రామాన్ని శనివారం హైకోర్టు జడ్జి శ్రీనివాస్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మహాకవి పోతన సమాధి వద్దకు చేరుకొని పూలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోతన వ్యవసాయ భావి వద్దకు వెళ్లి సందర్శించారు.ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కవులలో గొప్పవారైన వారిలో పోతన మాత్యులు ఒకరు ఎలాంటి మహాకవి పోతన వంటి వారు జన్మించిన పాలకుర్తి మండలం బమ్మెర గ్రామాన్ని సందర్శించడం గర్వంగా ఉందని అన్నారు. అనంతరం పాలకుర్తి సోమన్న దేవాలయాన్ని చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థిని కొట్టిన పాఠశాల పీఈటి

**- స్పందించిన ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు**
**- పీఈటిని నెల సస్పెండ్ చేసిన ప్రధానోపాధ్యాయులు**




జనగామ, ఫిబ్రవరి 3(జర్నలిస్ట్ వార్త): జనగామ జిల్లా నారాయణ హై స్కూల్ లో పని చేస్తున్న పీఈటి 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని తీవ్రంగా కొట్టారు. వంటిపై ఏర్పడిన వాతలు గ్రహించిన విద్యార్థి తల్లి తండ్రులు ఎన్.ఎస్.యు.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువెరు అభి గౌడ్, పట్టణ అధ్యక్షులు కార్తిక్ ని సంప్రదించారు. జరిగిన సంఘటనపై విద్యార్థిని విచారించి, సమాచారం తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వద్దకు వెళ్లి వారితో జరిగిన సంఘటనపై చర్చించారు. ఆ పాఠశాలలో క్రీడా ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్న పీఈటి కుటుంబ పరిస్థితులరీత్యా పూర్తిస్థాయిలో బాధ్యతల నుంచి తొలగించకుండా, ఒక నెల రోజుల పాటు సస్పెండ్ చేయడం జరిగిందని సమాచారం. ఇట్టి విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ) ని సంప్రదించి సమాచారం తెలియజేయడంతో తక్షణమే వారి స్పందించడం జరిగింది. ఇలాంటి పరిస్థితులు ఏ పాఠశాలలో జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులుగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

### అమ్మవారిపేట జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ - రాష్ట్ర మంత్రి కొండ సురేఖ

హనుమకొండ, ఫిబ్రవరి 3(జర్నలిస్ట్ వార్త) హనుమకొండ కూడా కార్యాలయంలో దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ చేతుల మీదుగా శనివారం అమ్మవారిపేట సమ్మక్క, సారక్క జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. వారి వెంట వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## రాజీకాయాల్లో రాణించిన
# నటులు అరుదు !

సినీపరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి..అధికారం చేపట్టి, ప్రజల్లో ప్రభావం చూపిన వారు చాలా తక్కువ మందే ఉన్నారు. తమిళనాట ఎంజి రామచంద్రన్ ఇలా ప్రజల మనిషిగా నిలబడ్డారు. తరవాత జయలలిత కూడా అదేకోవలో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారు. చిత్రపరిశ్రమ నుంచే వచ్చిన కరుణానిధి కూడా తమిళ నాట ప్రభావం చూపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు కూడా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. తనకంటూ ఓ స్థానం ఏర్పరచుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చిరంజీవి కూడా ప్రజాప్రస్థానం పెట్టి తరవాత దానిని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. ఇప్పుడాయన తమ్ముడు పవన్ కళ్యాణ్ కూడా జనసేనతో ఎపిలో దూసుకుపోతున్నారు. అయితే ప్రజల్లో విపరీతమైన ప్రభావం చూపగలిగిన వారు చాలా తక్కువమందే ఉన్నారు. ప్రముఖ తమిళ నటుడు విజయ్ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించడంతో మరోసారి రాజకీయ సినిమా రంగం సంబంధాల అంశం తెరపైకి వచ్చింది. రాజకీయ పార్టీ స్థాపించిన మొదటి నటుడు విజయ్ కాదని, అలాగే ఆయనే చివరి వాడు కాదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావును రాజకీయాల్లో అత్యంత రాణించిన నటుడుగా చెప్పుకోవాలి. ఎన్‌టి రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడంతోపాటు వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారు. సినీ ప్రముఖులు రాజకీయాల్లోకి రావడ మనేది కొత్తేమీ కాదు. ఎందుకంటే సినిమాలకు, రాజకీయాలకు మధ్య అవినాభావ సంబంధం ఉంది. భారతీయ చిత్ర పరిశ్రమలో అనేక మంది నటులు రాజకీయరంగ ప్రవేశం చేసి, ప్రజాసేవ చేశారు. ముఖ్యంగా దక్షిణాదిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. వెండితెరను ఏలిన చాలామంది కథానాయకులు, తర్వాతి కాలంలో రాజకీయాల్లో నాయకు లుగా ఓ వెలుగు వెలిగారు. వారిలో కొందరు సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించి ప్రజల్లోకి వెళ్తే, మరి కొందరు ఇతర పార్టీలలో చేరి రాణించారు. మన దేశంలో అత్యధికంగా తమిళనాడు రాజకీయాల్లోనే సినీ తారల పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొత్త పార్టీ ప్రకటించ దంతో మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. అన్నాదొరై, ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి, నుంచి కమల్ హాసన్, విజయ్ వరకూ.. రాజకీయాల్లోకి వచ్చిన తమిళ నటులు కొందరే తమ ప్రభావం చూపారు. కంజీవరం నటరాజన్ అన్నాదురై.. స్వతంత్ర భారత దేశంలో కొన్ని తమిళ సినిమాల్లో హీరోగా నటించ దంతో పాటు స్టోరీ, స్క్రీన్ ప్లే రైటర్‌గా కూడా వర్క్ చేశారు. పెరియార్ ఇ.వి.రామస్వామికి అనుయాయిగా పేరున్న ఆయన, ద్రవిడ కళగం పార్టీలో ఉన్నత స్థానానికి ఎదిగారు. ప్రత్యేక ద్రవిడ రాష్ట్ర ఉద్యమానికి, రాజకీయాలకు సినిమాలని వాడుకున్నారు. అయితే పెరియార్‌తో తలెత్తిన అభిప్రాయభేదాల కారణంగా బయటకి వచ్చి, 1949లో 'ద్రవిడ మున్నేట్ర కళగం' (డిఎంకె) పార్టీని స్థాపించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా అన్నాదొరై చరిత్రకెక్కారు. నడిగర్ తిలకం' శివాజీ గణేశన్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. డీఎంకే పార్టీలో చేరిన శివాజీ.. అప్పట్లో తిరుపతి ఆలయాన్ని సందర్శించడంపై విమర్శలు రావడంతో బయటకు వచ్చి, తమిళ నేషనల్ పార్టీలో చేరారు. ఇందిరాగాంధీ హయాంలో ఆయన రాజ్యసభ సభ్యునిగా చేశారు. 1988-1989 కాలంలో సొంతంగా తమిళగ మున్నేట్ర మున్నాని అనే రాజకీయ పార్టీని స్థాపించారు. తమిళ సినీ రాజకీయాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యక్తి మరుదూర్ గోపాలన్ రామచంద్రన్. 1953 వరకు కాంగ్రెస్‌లో ఉన్న ఎంజీఆర్, అన్నాదొరై స్ఫూర్తితో డీఎంకేలో చేరారు. అయితే కరుణానిధి డీఎంకే
నాయకత్వ బాధ్యతలు చేపట్టి సీఎం అయిన తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎంజీఆర్‌ను బహిష్కరించారు. ఆ తర్వాత అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం ఎఐడిఎంకె పార్టీని స్థాపించారు. 1977 - 1987 మధ్య కాలంలో రెండుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా చేసి, మరణించే వరకు ఆ పదవిలో ఉన్నారు. మరణానంతరం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది. ఎంజీఆర్ సతీమణి జానకి రామచంద్రన్ కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఎంజిఆర్ మరణం తరవాత సిఎం అయ్యారు. తరవాత ఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పురట్చి తలైవి జయలలిత తమిళ రాజకీయాల్లో పెను సంచలనమనే చెప్పాలి. అన్నాడీఎంకే కు ఏకైక నాయకురాలిగా ఎదిగారు. 1991 - 2016 మధ్య కాలంలో జయలలిత ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కొన్నేళ్ల పాటు సినీ అభిమానులను అలరించిన కెప్టెన్ విజయ్ కాంత్, 2005లో దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం అనే పార్టీని స్థాపించారు. 2011 నుంచి 2016 వరకు ప్రతిపక్ష నేతగా కూడా పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు కానీ, తన పార్టీని అధికారం లోకి తీసుకురాలేకపోయారు. విజయకాంత్ గత డిసెంబర్‌లో కన్నుమూశారు. సీనియర్ నటుడు శరత్ కుమార్ సైతం రాజకీయాల్లో ప్రవేశించారు. 2007లో తమిళనాడులో ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి అనే సొంత పార్టీని స్థాపించాడు. రాజకీయవేత్త కె. కామరాజ్ విలువలను పాటిస్తామని ప్రకటించుకున్నాడు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టారు. గత కొన్ని దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్న విశ్వ నటుడు కమల్ హాసన్.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నించి విఫలం అయ్యారు. సీనియర్ నటి ఖుష్బు గత 14 ఏళ్లుగా తమిళనాడు రాజకీయాల్లో ఉన్నారు. 2010లో డీఎంకేలో పార్టీలో చేరి, నాలుగేళ్లలోనే కాంగ్రెస్‌లోకి వచ్చి చేరారు.

# ఎమ్మెల్యేల కొనుగోళ్లపై ఆధారాలు ఇవ్వాలి

***ఆధారాలు బయటపెట్టాలని బిజెపి ఫిర్యాదు***

***సిఎం కేజ్రీవాల్ నివాసానికి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు***

***ఆప్‌ను టార్గెట్ చేశారని ఆరోపిస్తున్న కేజ్రీవాల్***




న్యూఢిల్లీ,ఫిబ్రవరి3: ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెళ్లారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ కొనేందుకు ప్రయత్నిస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణల నేపథ్యంలో.. అందుకు ఆధారాలు ఇవ్వాలని సీఎంను పోలీసులు కోరనున్నారు. ఈ మేరకు స్వయంగా సీఎంకు నోటీసులు అందజేసేందుకు కేజ్రీవాల్ అధికారిక నివాసానికి శనివారం ఉదయం చేరుకున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురి చేస్తోందంటూ కేజ్రీవాల్ ఇటీవలే సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఏడుగురు ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు చెప్పున ఆఫర్ చేసిందంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై బీజేపీ నేతలు జనవరి 30వ తేదీన ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేల ప్రలోభాల వ్యవహారంలో ఆధారాలు ఇవ్వాలని కోరుతూ కేజ్రీవాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసుల బృందం శుక్రవారం రాత్రి సీఎం నివాసానికి వెళ్లింది.
సుమారు గంటపాటు వేచి చూసి.. చివరికి నోటీసులు ఇవ్వకుండానే పోలీసులు వెనుదిరిగారు. నోటీసులు తీసుకునేందుకు కేజ్రీవాల్ నిరాకరించారని పోలీసులు తెలిపారు. అయితే, నోటీసులు తీసుకునేందుకు ఆప్ అధినేత సిద్ధంగా ఉన్నా ఇవ్వకుండా వెళ్లిపోయారని సీఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి. సీఎంతో పాటు మంత్రి అతిషి ఇంటికి కూడా పోలీసులు వెళ్లారు. మంత్రి అతిషి మాత్రం అందుబాటులో లేరని తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం మరోసారి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ బృందం సీఎం నివాసానికి వెళ్లింది. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని బెజెపి టార్గెట్ చేస్తోంది. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో కేంద్ర ప్రభుత్వం ఆప్ మంత్రులైన సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియాను అరెస్టు చేసి జైలులో ఉంచింది. ఇప్పుడు ఆ రాష్ట్ర సిఎంనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇడి ద్వారా సమన్లు జారీ చేస్తోంది. మద్యం కుంభకోణం కేసులో పలుసార్లు కేజ్రీవాల్‌కి ఇడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇడి విచారణకు హాజరయ్యేం దుకు కేజ్రీవాల్ నిరాకరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. మరోవైపు శనివారం ఉదయం ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్‌కి చెందిన పోలీసుల బృందం కేజ్రీవాల్ ఇంటికెళ్లింది. ఇటీవల ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి కొనేందుకు ప్రయత్నిస్తుందని కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. ఈ ఆరోపణలపై క్రైమ్ బ్రాంచ్ బృందాలు నోటీసులివ్వడానికి శుక్రవారం ఢిల్లీ సిఎం, ఆప్ మంత్రి అతిషి ఇళ్లకు కూడా వెళ్లాయి. అయితే కేజ్రీవాల్ ఇంటి అధికారులు ఈ నోటీసును స్వీకరించడానికి నిరాకరించారు. అతిషి మాత్రం క్రైమ్ బ్రాంచ్ బృందాలు ఇంటికి వెళ్లే సమయానికి ఆమె ఇంట్లో లేరని మీడియా పేర్కొంది. అయితే ఈ నోటీసును కేజ్రీవాల్‌కు
వ్యక్తిగతంగా ఇచ్చేందుకు క్రైమ్ బ్రాంచ్ భావిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కాగా, కేజ్రీవాల్ ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి కొనడానికి చూస్తోందని విమర్శించిన తర్వాత ఆయన వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్రంగా మండిపడ్డారు. 'కేజ్రీవాల్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కేజ్రీవాల్ అబద్ధం వెనుక ఉన్న నిజం ఇప్పుడు బట్టబయలు కానుది. అతను అబద్ధం చెప్పలేడు. విచారణ నుండి తప్పించుకోలేడు' అని ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. కేజ్రీవాల్ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని.. ఆయన నిరాధారమైన ఆరోపణలు చేశారని సచ్‌దేవా అన్నారు

. ఆప్ నేతలు తీవ్రమైన ఆరోపణలు చేశారని ఢిల్లీకి చెందిన బిజెపి నేతలు ఆ రాష్ట్ర పోలీస్ కమిషనర్ సంజరు అరోరాకు ఫిర్యాదు కూడా చేశారు. బిజెపిలో చేరేందుకు..తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ఆప్‌కు చెందిన ఏడుగురి ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు చొప్పున బిజెపి ఆఫర్ చేసిందని గతవారం
కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎలక్షన్స్ సమయంలో బిజెపి 'ఆపరేషన్ లోటస్ 2.0' ప్రారంభించిందని ఆ రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి ఆతిషి విమర్శించారు. గతేడాది కూడా ఆప్ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టేందుకు బిజెపి యత్నించింది. కానీ ఆ ప్రయత్నాలు విఫలయ్యాయని అతిషి నొక్కి చెప్పారు.

# ప్రత్యర్థులు లక్ష్యంగా రాజకీయ వేధింపులు

## ఇడి విచారణలపై విపక్ష నేతల ఆందోళన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3: రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు
అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. తాజాగా టిడిపి నేత వర్ల రామయ్య జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు ఏడు గంటలకు పైగా ప్రశ్నించి, అరెస్ట్ చేయడం బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌ను లక్ష్యంగా చేసుకోవడం దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి వీరిని లక్ష్యంగా చేసుకుంది. బీహార్లో మహాకూటమి ప్రభుత్వం నుండి నితీష్ కుమార్ వైదొలిగి బిజెపి పంచన చేరిన మరుసటి రోజే ఇడి విచారణ ప్రక్రియ ప్రారంభం కావడం గమనార్హం. సిబిఐ నమోదు చేసిన కేసు ఆధారంగా తేజస్వీ తండ్రి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు కూడా ఇటీవలే ఇడి నోటీసులు జారీ చేసింది. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా దశాబ్దాల తరబడి లాలూ సాగిస్తున్న పోరాటం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్‌ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. ఈ
నేపథ్యంలోనే తమిళనాడు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు ఇడి దాడులను అడ్డుకోవడంతో పాటు, ఆ సంస్థ సిబ్బందిపై కేసులు నమోదు చేశాయి. తాజాగా జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఇడి అధికారులు తన ప్రతిష్టను దెబ్బతీస్తున్నారంటూ కేసు దాఖలు చేశారు. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దీనిపై ఉమ్మడిగా పోరాడాల్సి ఉందని సిపిఎం నేత సీతారాం ఏచూరి అభిప్రాయపడ్డారు.

# బతికే ఉన్నానంటూ పూనమ్ వీడియో విడుదల

## సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కోసం అలా చేశా - పూనమ్ తీరును ఎండగడుతున్న నెటిజన్లు

లక్నో,ఫిబ్రవరి3 తాను బతికే ఉన్నానంటూ బాలీవుడ్ నటి పూనమ్ పాండే ఇన్‌స్టాలో వీడియో షేర్ చేశారు. సర్వైకల్ క్యాన్సర్ నానాటికీ ప్రమాదకరంగా మారుతుందని.. దానిపై అవగాహన కల్పించేందుకే చనిపోయినట్లు పోస్ట్ పెట్టించానని వెల్లడించారు. 'మీ అందరితో ఒక ముఖ్యమైన విషయం పంచుకోవాలను కుంటున్నా. నేను ఎక్కడికి వెళ్లలేదు. బతికే ఉన్నా. గర్భాశయ క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోలేదు. కానీ, అది వేలాది మంది మహిళల ప్రాణాలు బలిగొంది. ఇతర క్యాన్సర్ల మాదిరిగా కాదు. దీనిని నివారించడం సాధ్యమే. హెచ్‌పీవీ వ్యాక్సిన్ లేదా ముందస్తుగా గుర్తించడం అవసరం. ఈ వ్యాధితో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండే మార్గాలు ఉన్నాయి. అందరికీ అవగాహన కల్పిద్దాం' అని ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన పలువురు నెటిజన్లు మండిపడ్డారు. ఇలాంటి ప్రచారం సరికాదంటూ విమర్శిస్తున్నారు. 2011 వన్డే ప్రపంచకప్ టోర్నీ సందర్భంగా చేసిన ఓ ప్రకటనతో పూనమ్ చాలా పాపులర్ అయ్యారు. ఆమె వైవాహిక జీవితం కూడా వివాదాస్పద మైంది. భర్త శారీరకంగా చిత్రహింసలకు గురిచేస్తున్నాడంటూ అప్పట్లో పోలీసులను ఆశ్రయించారు. ఆ తర్వాత వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు. మోడల్‌గా కెరీర్ ఆరంభించిన పూనమ్ 2013లో 'నషా'తో బాలీవుడ్‌లో తెరంగ్రేటం చేశారు. పలు హిందీ సినిమాల్లో నటించిన ఆమె.. ప్రముఖ నటి కంగనా రనౌత్ హోస్ట్‌గా వ్యవహరించిన లాకప్ తొలి



సీజన్‌లో పాల్గొన్నారు. పూనమ్ మరణం గురించి శుక్రవారం ఉదయం ఆమె ఇన్‌స్టా ఖాతాలో వ్యక్తిగత సిబ్బంది పోస్ట్ చేయడంతో ఈ వార్త ఇండస్ట్రీని షాక్‌కు గురి చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె వీడియో రిలీజ్ చేసింది. అయితే పూనమ్ ఎంచుకున్న తీరును నెటిజన్లు తప్పు పడుతున్నారు. దీనికి ఇంత డ్రామాలు అవసరమా అని ఏకి పారేస్తున్నారు.

# అభ్యర్థుల మార్పే మంత్రగా జాబితా

## నెల్లూరులో మైనార్టీకి సీటు దక్కడంపై సంబ రాలు

నెల్లూరు,ఫిబ్రవరి3 వై నాట్ 175..ఈ టా÷-ర్గెట్ పై గురి పెట్టిన వైసీపీ హైకమాండ్ మార్పే మంత్రంగా అభ్యర్థుల ఎంపికలో తన మార్క్ చాటుకుంటోంది. ఇప్పటికే ఐదు జాబితాలు విడుదల వైసీపీ .. తాజాగా ఆరో జాబితాను ప్రకటించింది. ఆరో జాబితాలో నాలుగు లోక్‌సభ.. 6 అసెంబ్లీ మొత్తంగా పది సెగ్మెంట్లకు కొత్త ఇంచార్జ్‌లను నియమించారు వైఎస్ జగన్.. సామాజిక సమీకరణాలు.. స్థానిక పరిస్థితులు.. ఇవే కొలమానంగా.. గెలుపే లక్ష్యంగా మార్పులు చేర్పులు చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ అభ్యర్థుల ఎంపికలో మార్పులు చేర్పులు చేసినట్లు నేతలు పేర్కొంటున్నారు. అయితే, ఎంతో ఆసక్తికరంగా మారిన నెల్లూరు సిటీ అసెంబ్లీ స్థానానికి డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్‌ను నియమించింది. నెల్లూరు సిటీ నుంచి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట ఎంపీ స్థానానికి బదిలీ చేసింది.
ఖలీల్‌ను నెల్లూరు ఇన్‌ఛార్జ్‌గా నియమించడంతో కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. వైసీపీ ప్రకటించిన ఆరో జాబితాలో స్థానం దక్కించుకున్న నేతలు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. తిరుపతి జిల్లా జీడి నెల్లూరు అసెంబ్లీ సమన్వయకర్తగా తన పేరు ప్రకటించడంపై డిప్యూటీ సీఎం నారాయణస్వామి ధన్యవాదాలు చెప్పారు. తన ఊపిరి ఉన్నంతవరకు జగన్‌తోనే ఉంటానని మరోసారి తేల్చిచెప్పారు. అన్ని మండలాల నేతలను సమన్వయం చేసి భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తంచేశారు. వైసీపీ ప్రకటించిన ఆరో జాబితాలో చోటు దక్కడంపై రాజమండ్రిలో సంబరాలు మిన్నంటాయి. ఎంపీ కార్యాలయంలో అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, స్థానిక ఎంపీ భరత్ నేతలు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. తనపై సీఎం జగన్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా భారీ మెజారిటీతో గెలిచి బహుమతిగా ఇస్తామని ప్రకటించారు.

# అన్యమతస్థులకు ఎలా ప్రవేశం కల్పిస్తారు

## టిటిడి ఇవో తీరుపై మండిపడ్డ భానుప్రకాశ్

తిరుమల,ఫిబ్రవరి3 అన్యమతస్థులను శ్రీవారి సేవకు అనుమతించే అంశాన్ని పరిలిస్తామంటూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేసిన ప్రకటనపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీ ఈవోపై ÷ర్ అయ్యారు. అన్యమతస్థులను శ్రీవారి సేవకు అనుమతించే అంశాన్ని పరిలిస్తామని ఈవో ధర్మారెడ్డి ప్రకటించడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అన్యమతస్థుల సేవలను వినియోగించుకుంటామని ధర్మారెడ్డి ఏ హోదాలో ప్రకటిస్తారని ప్రశ్నించారు.
టీటీడీ ఈవో అయితే ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటారా అని నిలదీశారు. అన్యమతస్థుల సేవలు టీటీడీకి అవసరం లేదన్నారు. ధర్మారెడ్డి తన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే టీటీడీలో అనేక మంది అన్యమతస్థులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. స్వామి వారికి మొక్కని వారు టీటీడీలో విధులు నిర్వర్తిస్తూ జీతాలు తీసుకుంటున్నారన్నారు. టీటీడీలో పని చేస్తున్న అన్యమతస్థ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేయాలని భానుప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఆప్ నేతకు తొలగిన అడ్డంకి..

## ప్రమాణ స్వీకారానికి అనుమతి

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో శిక్ష అనుభవిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్.. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయడానికి అడ్డంకి తొలగింది.సంజయ్ సింగ్ ఫిబ్రవరి 5న రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేయడానికి శనివారం ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. రాజ్యసభ ఎంపీగా ప్రమాణం చేయటానికి సంజయ్ సింగ్ చేసిన విజ్ఞప్తిని.. ప్రత్యేక న్యాయమూర్తి ఎం.కె నాగ్‌పాల్ అనుమతి ఇచ్చారు. ఢిల్లీ మద్యం పాలసీ మనీలాండరింగ్ కేసులో సంజయ్ సింగ్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే.అదేవిధంగా ఇదే కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా జ్యూడిషియల్ కస్టడీని కోర్టు పొడగించింది.

# తమన్నా తో పెళ్ళెప్పుడు..?.. ఫన్నీ ఆన్సర్ ఇచ్చిన విజయ్ వర్మ..





బాలీవుడ్ యాక్టర్ విజయ్ వర్మ, స్టార్ హీరోయిన్ తమన్నా..గతేడాది వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.. అప్పటి నుండి వారు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ప్రతీసారి పెళ్లి ఎప్పుడు అనే ప్రశ్నిస్తున్నారు.

విజయ్ వర్మ, తమన్న ఇద్దరూ సోషల్ మీడియాలో ఎక్కువగా యాక్టివ్గా ఉంటారు. వారికి సంబంధించిన సినిమా అప్డేట్స్ తో పాటు పలు పర్సనల్ విషయాలు కూడా ఇందులో షేర్ చేసుకుంటారు. వీరిద్దరు కలిసి 'లస్ట్ స్టోరీస్ 2' అనే వెబ్ ఫిల్మ్ షూటింగ్ సమయంలో ప్రేమలో పడ్డారు. ఆ విషయం బయటికొచ్చిన తర్వాత వీరిద్దరూ కూడా తాము రిలేషన్షిప్ లో ఉన్నట్టు ఒప్పుకున్నారు. అంతే కాకుండా ఒకరిపై మరొకరికి ఉన్న ప్రేమను పలుమార్లు బయటపెట్టారు. ప్రస్తుతం విజయ్ వర్మ, తమన్నా.. ఎవరి కెరీర్లో వారు బిజీగా ఉన్నారు..అయితే వీరి పెళ్లి గురించి ప్రశ్నలు మాత్రం వీరిని వేధిస్తూనే ఉన్నాయి.

తాజాగా ఇన్స్టాగ్రామ్ లో ఫ్యాన్స్ తో ముచ్చటించిన విజయ్ వర్మకు మళ్లీ అలాంటి ప్రశ్నే ఎదురయ్యింది.దానికి విజయ్ వర్మ తెలివిగా సమాధానమిచ్చాడు.ఇంస్టాగ్రామ్ లో 'అస్క్ మీ ఎనీథింగ్' సెషన్ ను ఏర్పాటు చేసిన విజయ్ వర్మకు 'పెళ్లి ఎప్పుడు చేసుకుంటున్నావు' అంటూ ఒక ఫ్యాన్ అతడిని ప్రశ్నించారు. ఆ ఫ్యాన్ తన మేనకోడలే అని చెప్తూ.. 'నా కోడలు ఇప్పుడు అమ్మలా ప్రశ్నలు అడుగుతోంది. పైగా నాకు ఈ ప్రశ్న హైదరాబాదీ యాసలో వినిపిస్తోంది' అంటూ తన మేనకోడలికి కౌంటర్ ఇచ్చాడు విజయ్ వర్మ. ఈ నటుడి స్మార్ట్ సమాధానం చూసి ఫ్యాన్స్ నవ్వుకుంటున్నారు. ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. ఇక విజయ్ వర్మ గానీ, తమన్నా గానీ వారి ప్రేమ గురించి తప్ప పెళ్లి గురించి మాట్లాడడానికి ఇప్పుడు ఇష్టపడటంలేదు. కానీ 2024లో వీరిద్దరూ పెళ్లి పీటలెక్కే అవకాశం ఎక్కువగా ఉందని సోషల్ మీడియాలో అప్పుడప్పుడు వార్తలు వస్తున్నాయి.




## హృదయాలను హత్తుకునేలా

# 'యాత్ర 2' ట్రైలర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో వచ్చిన చిత్రం 'యాత్ర'. ఈ సినిమాకు సీక్వెల్గా 'యాత్ర 2' ఫిబ్రవరి 8న రిలీజ్ కానుంది. వైఎస్సార్ తనయుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజానాయకుడిగా ఎదిగిన తీరు, 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్లో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో 'యాత్ర 2' ఉంటుంది. వైఎస్సార్, ఆయన తనయుడి జీవితంలో జరిగిన యథార్థంగా జరిగిన సంఘటనలే ఆధారంగా ఈ చిత్రాన్ని డైరెక్టర్ మహీ వి. రాఘవ్ తెరకెక్కించారు. ఈ చిత్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డిపాత్రలో మమ్ముట్టి, వైఎస్ జగన్మోహన్ రెడ్డిపాత్రలో జీవా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన యాత్ర-2 టీజర్, సాంగ్స్ సినీ ప్రేక్షకులతో పాటు వైఎస్సార్ అభిమానుల గుండెలను తాకాయి. తాజాగా యాత్రా 2 నుంచి ట్రైలర్ను రిలీజ్ చేశారు మేకర్స్. 'పుట్టుకతోనే చెవుడు ఉంది అన్న.. చెవుడు వల్ల మాటలు కూడా రావు. ఏదో మిషిన్ పెడితే వినబడి మాటలు వస్తాయని డాక్టర్లు చెప్పారు. అన్నా.. మాకు అంత స్థోమత లేదు' అని ఓ సామాన్యురాలు తన కూతురికి గురించి సీఎం వైఎస్సార్(మమ్ముట్టి)కి చెప్పే సీన్తో ట్రైలర్ ప్రారంభం అవుతుంది. వైఎస్సార్ మరణం.. జగన్ ఓదార్పు యాత్రకు అడ్డుకునేందుకు కాంగ్రెస్, టీడీపీ చేసే కుట్రలు.. పార్టీ పెట్టిన తర్వాత జగన్ పాదయాత్రకు ప్రజల నుంచి వచ్చిన మద్దతు..ఇవన్నీ ట్రైలర్లో హృదయాలను హత్తుకునేలా చూపించారు. ఇక చివర్లో ఓ అంధుడు 'నువ్వు మా వైఎస్సార్ కొడుకువు అన్నా..మాకు నాయకుడిగా నిలబడు అన్నా'అని అనగా..నేను విన్నాను..నేను ఉన్నాను' అని జగన్(జీవా) చెప్పే డైలాగ్తో ఎమోషనల్గా ట్రైలర్ ముగిసింది.



# ఆదిపర్వంలో మంచులక్ష్మి నట విశ్వరూపం

సంజీవ్ మేగోటి దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఆదిపర్వం', ఇందులో మంచు లక్ష్మి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకుంటోంది. ఇది ఒక పీరియడ్ డ్రామా, కథా నేపథ్యం 1974 నుంచి 1992 మధ్య జరిగే కథ. ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ చాలా అవసరమని అవి హైలైట్ గా నిలుస్తుందని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. 'అమ్మోరు', 'అరుంధతి' చిత్రాల మాదిరిగా హై టెన్షన్ యాక్షన్ ఫిలింగా దక్షిణ భారతదేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడా సిద్ధం అవుతోందని తెలిపారు. ఈ సినిమాలో నాగలాపురం నాగమ్మగా మంచులక్ష్మి నటవిశ్వరూపం చూడవచ్చని దర్శకుడు సంజీవ్ మేగోటి తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్ రావు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో మంచు లక్ష్మి పాత్ర చాలా గొప్పగా ఉంటుందని అతను చెప్పారు. ఆమెతో పాటు ఆదిత్య ఓం, ఎస్తర్ నొరోన్హా, శ్రీజిత ఘోష్, ఇంకా చాలా మంచి నటీనటులు తమ తమ పాత్రల్లో విజృంభించారని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న గ్రాఫిక్స్ వర్క్ చివరిదశకు చేరుకుందని అతను చెప్పారు. నాగమ్మగా చేస్తున్న మంచులక్ష్మి ఎంతో రిస్క్ చేసి రెండు అద్భుతమైన పోరాట సన్నివేశాలు చేశారని, ఆ రెండు ఫైట్స్ చిత్రానికి హైలెట్ అని, క్షేత్ర పాలకుడిగా ప్రత్యేక పాత్ర చేస్తున్న శివకంఠంనేని కూడా అద్భుతంగా చేశారు అని శ్రీనివాస రావు తెలిపారు.

# డీప్ ఫేక్ టెక్నాలజీ ఆందోళన కలిగించే విషయం



నటి కృతి సనన్ వెల్లడి

ఏఐ టెక్నాలజీ, డీప్ ఫేక్ వీడియోల గురించి హీరోయిన్ కృతీసనన్ స్పందించారు. తాజాగా ఆమె నటించిన 'తేరీ బాతో మై ఐసా ఉల్జా జియా' చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డీప్ఫేక్ గురించి మాట్లాడారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. కొన్ని నెలల నుంచి సినీ సెలబ్రిటీలకు సంబంధించిన మార్ఫింగ్ వీడియోలు సంచలనం సృష్టిస్తున్నాయి. అలాగే ఏఐ టెక్నాలజీ సాయంతో క్రియేట్ చేసిన యాంకర్ను కూడా చూశాం. డీప్ఫేక్ల విషయంలో టెక్నాలజీని నిందించడం తప్పు. దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఏఐని సృష్టించింది కూడా మనుషులే అనే విషయం గుర్తుంచుకోవాలి. టెక్నాలజీ అభివృద్ధి చూస్తుంటే.. భవిష్యత్తులో ఏఐ మన భాగస్వామి అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు' అని కృతి సనన్ అన్నారు. అమిత్ జోషి, ఆరాధన సాహ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం గురించి కృతిసనన చెబుతూ 'తొలిసారి ఈ కథ విన్నప్పుడు ఇది కూడా ఒక అందమైన ప్రేమకథా చిత్రం. ఎలా ఉంటుందో. ప్రేక్షకులను ఆకట్టుకుంటుందా లేదా? అనే ఆలోచనే ఉండేది. హీరో హీరోయిన్ల మధ్య కెమిసీ?ట్ర కూడా బాగుందనే అనుకున్నా. కానీ ఎప్పుడైతే నా పాత్ర ఒక రోబో అని తెలిసిందో అప్పుడు ఆశ్చర్యపోయాను. సిఫ్రా అనే రోబో పాత్రలో నేను చేసిన అల్లరి ఒక రేంజ్లో ఉంటుంది' అని అన్నారు. ఇదే విషయంపై మరోనటి భూమి ఫెడ్నేకర్ కూడా మాట్లాడుతూ 'ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. మన ఫొటోలు అలా చూసుకున్నప్పుడు ఎంత బాధగా ఉంటుందో నేను ఊహించుకోలేను. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ఉండాలంటే ప్రత్యేక చట్టాలు అమలు కావాలి' అని అన్నారు.